

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త

## నేడే జిల్లా టీడీపీ మహానాడు

**- వి పి ఆర్ కన్వెన్షన్ సెంటర్లో భారీ ఏర్పాట్లు**

**- భారీగా తరలిరానున్న టిడిపి శ్రేణులు**



**నెల్లూరు రూరల్, మే 22, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా మహానాడు శుక్రవారం ఉదయం 9:30 గంటలకు, నెల్లూరులోని కనుపర్తిపాడులోని, వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్న నెల్లూరు పార్లమెంటు మహానాడులో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొంటారు. జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు మహానాడు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాము. జిల్లా నుండి టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని వారికి ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఏర్పాట్లు చేశారు.

## మహానాడు ఏర్పాట్లపై నేతల భేటీ



**నెల్లూరు రూరల్, మే 22, ప్రభాతవార్త** 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించనున్న మహానాడు ఏర్పాట్లపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సమన్వయ కమిటీ కోకన్వీనర్ పల్లా శ్రీనివాస్, కమిటీ సభ్యులు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ రాం భూపాల్ రెడ్డి , ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎంఎల్ఏ అమర్నాథ్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కడపలోని శ్రీనివాస్ రెడ్డి నివాసంలో భేటీ అయిన నేతలు ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వసతులు కల్పినపై మాట్లాడారు. మరో నాలుగు రోజులే ఉన్నందున ఏర్పాట్లు వేగంగా చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కనివిని ఎరుగని రీతిలో మహానాడు జరగాలని, ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోవాలన్నారు. భేటీలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వేగవంతంగా భూసేకరణ ప్రక్రియ



**నెల్లూరు కలెక్టరేట్, మే 22, ప్రభాతవార్త** జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ విషయమై రెవిన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లోని ఎన్‌హెచ్ఎఐ, రైల్వే, ఆర్ఓబి లు, ఆర్ అండ్ బి రోడ్లు, ఎపిఐఐసి, మెగా ఇండస్ట్రియల్ హాబ్ మొదలైన ప్రాజక్టులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా అవార్డు చేసిన భూములకు సంబంధించి పొజిషన్ పూర్తయి, చెల్లింపులు జరగని వారి విషయంలోనిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కొన్నిచోట్ల మ్యుటేషన్స్ పెండింగ్‌లో ఉన్నట్లుగా గుర్తించామన్నారు. అవార్డు అయ్యాక, చెల్లింపులు చేసిన తర్వాత మ్యుటేషన్స్ కూడా పూర్తిచేస్తేనే ఆయా భూములను సంబంధిత ప్రాజెక్టు వారికి పూర్తి స్థాయిలో అందజేసినట్లు అవుతుందన్నారు. కావున వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు పూర్తిచేసి ఆయా ప్రాజెక్టుల పనులు పురోగతి సాధించేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృషి చేయాలన్నారు. అభివృద్ధి ప్రాజెక్టులను పట్టాలెక్కిచ్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నందున, అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు ఈ సమావేశంలో జిల్లా అటీవీ శాఖాధికారి కె మహబూబ్ భాష, ఎ పి ఐ ఐ సి జోనల్ మేనేజర్ శివ కుమార్, నెల్లూరు, ఆత్మకూరు, కావలి ఆర్డీఓలు అనూష, పావని, వంశీకృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హుస్సేన్ సాహెబ్, ఆర్ అండ్ బి ఎస్ ఇ గంగాధర్, సోమశిల ప్రాజెక్టు ఎస్ ఇ వెంకట రమణా రెడ్డి, ఎన్ హెచ్ ఎ ఐ ప్రతినిధులు, వివిధ ప్రాజెక్టుల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ




**నెల్లూరు క్రైమ్, మే 22 ప్రభాతవార్త :** నగరంలోని నార్త్, సౌత్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లతో పాటు నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించి, ఫిర్యాదుదారులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించి, టౌన్‌లో ఎన్ని ట్రాఫిక్ పాయింట్స్ ఉన్నాయి? హిట్ రన్ కేసులు, ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలు, నివారణ చర్యలు, గీటర్న్ పాయింట్స్, పార్కింగ్ ప్రాంతాలు, వ్రాంగ్ పార్కింగ్, బారికేడింగ్, వన్ వే, ఆటోల కదలికలు, ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాట్లు తదితర అంశాలపై ఆరాతీశారు. స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతోనే నేర నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర కార్యకలాపాలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమైనదని, ట్రాఫిక్ సిబ్బందిని నియమించిన ప్రదేశంలోనే ఉండి ప్రజలకు అసౌకర్యం లేకుండా ట్రాఫిక్ నియంత్రించాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, డీహైడ్రేషన్ కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సిబ్బందికి సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ పై స్పెషల్ డ్రైవ్‌ల నిర్వహణతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనలు రాంగ్ రూట్‌ల లో వెళ్ళడం, అనధికార పార్కింగ్ లను సహించేది లేదని, ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. నవాబుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ సిబ్బంది పలు సూచనలు చేసారు. సమాజంలో చురుగ్గా వ్యవహరిస్తున్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ల పై ప్రత్యేకం గా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ వ్యవస్థను ముమ్మరం చేయాలని, అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్య కేసుల్లో సాంకేతికత ఆధారంగా లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు.

## హంసవాహనం పైన కామాక్షితాయి



**బుచ్చి మే 22 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా కామాక్షితాయి అమ్మవారు హంసవాహనోత్సవంలో సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా లేబూరు శ్రీనివాసులురెడ్డి, లేబూరు వెంకటరామిరెడ్డి, లేబూరు రాధాకృష్ణరెడ్డి, లేబూరు సుబ్బరామిరెడ్డి వ్యవహారించారు.కార్యక్రమాలను ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి, సేవా కమీటి చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, సేవా కమీటి సభ్యులు పర్యవేక్షించారు.

# పరిశ్రమల ఏర్పాటుకు సత్వరమే మంజూరు

**- టిబి బాధితులకు పోషక సహాయం అందించండి**

**- పరిశ్రమ వర్గాలు యోగాంధ్రలో భాగస్వాములు కావాలి - జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**



**నెల్లూరు కలెక్టరేట్, మే 22, ప్రభాతవార్త** పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత దృష్ట్యా వివిధ శాఖల అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎంఈజిపి రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొద్కలెన అంశాలను జిల్లా పరిశ్రమల శాఖ జిఎం మారుతీ ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సం బంధించి అన్ని అనుమతులను ఆయా శాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తొందరగా అనుమతులు ఇవ్వాలన్నారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్స్ ను వెంటనే పూర్తి చేయాలన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు చర్యలు చేపట్టని అధికారులపై క్రమశిక్షణ చర్యలకు వెనుకాడేది లేదన్నారు. అధికారులందరూ సమావేశ ఉద్దేశాలను అర్థం చేసుకొని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఆటోనగర్ లోని ఇరిగేషన్ కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆహార ప్రాసెసింగ్ రంగంలోని సూక్ష్మ సంస్థలను ఆధునికరించడం, వ్యక్తిగత మైక్రో సంస్థలు స్థాపించేందుకు ఉద్దేశించిన ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల అధికారికీకరణ పథకాన్ని జిల్లాలో అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమలు, డిఆర్డిఏ, మెప్మా అధికారులు ఈ దిశగా కృషి చేయాలన్నారు. ప్రాజెక్టు వ్యయంపై 35 శాతం క్రెడిట్‌లింక్డ్ మూలధన సబ్సిడీ గరిష్టంగా రూ.10 లక్షలు వరకు ఉన్నదని తెలిపారు. టిబి బాధితులకు పోషక సహాయం అందించండి, పీఎం టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా వివిధ కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా టిబి బాధితులకు ఆర్థిక, పోషక సహాయ అందించాలని సూచించారు. టిబి రోగులకు నెలవారీ పోషకాహార కిట్ అందించాల్సి ఉన్నందున, పరిశ్రమలు ఇతోధి కంగా సాయం అందించాలన్నారు. టిబి నిర్మూలన లక్ష్యాన్ని సాధించే క్రమంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ రంగ సంస్థలు తోడ్పడాలన్నారు. పరిశ్రమ వర్గాలు యోగాంధ్రలో భాగస్వాములు కావాలి, జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రానికి భారత ప్రధాని విచ్చేయుచున్న సందర్భంగా యోగాంధ్ర పేరుతో నెల రోజులు పాటు జిల్లాలో ప్రత్యేక యోగ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు, ఎడిబుల్ ఆయిల్ యూనిట్ ఉద్యోగులు, ఇతర పరిశ్రమ వర్గాలు తమ పరిధిలో యోగాను ఆచరించే విధంగా అవగాహన కలిగించాలన్నారు. యోగాంధ్రలో అందరూ భాగస్వాములై ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎపిఐఐసి జడ్ఎం శివకుమార్, ఆర్డీవోలు అనూష, పావని, వంశీ కృష్ణ, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, విద్యుత్, ఆర్ అండ్ బి ఎస్ ఈ లు విజయన్, గంగాధర్, డిటిసి చందర్, తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలనా దక్షుడు చంద్రబాబు నాయుడు - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**ఆత్మకూరు, మే 22, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీకి పేదరికం నిర్మూలన లక్ష్యంకాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం రెండుకళ్ళుగా పాలన సాగిస్తున్న పరిపాలనా దక్షుడు చంద్రబాబు నాయుడు అని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో ఆత్మకూరులో నియోజకవర్గ స్థాయి నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమం భారీ ఎత్తున నర్విహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంవిధ్వంసం పాలన సాగించి అప్పులు, ఆర్థిక సంక్షోభం నెలకొనగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి తన అనుభవంతో అన్నింటిని సరిచేస్తూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ పనులను ప్రారంభించారని, అన్ని ప్రాంతాల్లో మౌళిక వసతులుకల్పిస్తున్నా రన్నారు. పార్టీ పరంగా ఆత్మకూరులో గతంలో నాయకత్వం సరిగా లేక నాయకులు, కార్యకర్తలు అయోమయపరిస్థితిలో ఉండగాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తాను ఇక్కడ పోటీ చేయగా పార్టీని గతంలో తాను చేసిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు విజయం చేకూర్చారని , ఈ ఏడాదిలో తాను పార్టీపరంగా , అభివృద్ధి, సంక్షేమం పరంగా అందరి సమిష్టి సహకారంతో ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నానని , సభ్యత్వంలో లక్షా 49వేలతో రాష్ట్రంలో తృతీయ స్థానంలో ఉన్నామని, శాశ్వత సభ్యత్వంలో రాష్ట్రంలో 2వ స్థానంలో ఉన్నామన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంతో అప్పులు , ఆర్థికసంక్షోభం, విధ్వంస పాలన నెలకొందని , పాలనాదక్షుడు చంద్రబాబు నాయుడు పరిస్థితిని గాడిన పెడుతూ అభివృద్ధి , సంక్షేమం సాధిస్తున్నారని తన వంతు ఆత్మకూరు అభివృద్ధికి బాధ్యతాయుతంగా ఇప్పటికే రోడ్లు, డ్రైన్లు , వసతిగృహాలు ,అతిథిగృహాలు, బైపాస్‌రోడ్, సోమశిల ప్రాజెక్ట్ , పలు దేవాలయాలు తదితరాలకు దాదాపు 450కోట్ల రూపాయలు మంజూరు చేయించామని ఆత్మకూరు మున్సిపాల్టీకి ఇప్పటికే 43కోట్లు మంజూరు చేయించగా మరో 100కోట్లతో బైపాస్‌రోడ్, అంతర్గత రోడ్లు తదితరాలకు ప్రతిపాధించానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాది కల్పించేందుకు 37కోట్లుతో పనులు పూర్తిచేయించిన నారంపేట వద్ద ఎంఎస్ఎంఇ పార్క్‌ను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. ఆత్మకూరులో విక్రమసింహపురి యూనివర్శిటీ ఏర్పాటు కు , బిసి గురుకుల జూనియర్ కాలేజీ ఏర్పాటుకు , సోమశిల హైలెవల్ కెనాల్ పూర్తిచేసేందుకు ఇతరత్రా అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చందద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. తొలుత పార్టీ పతాకాన్ని ఎగురవేసిన మంత్రి ఆనం , ఎంపి వేమిరెడ్డి , అబ్దుల్ అజీజ్‌లు పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. టిడిపి సభ్యత్వాన్ని స్వీకరించి ఇటీవల మృతిచెందిన ఓ కార్యకర్తకు నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం సమకూర్చిన 5లక్షల రూపాయల చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసమావేశంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ అబ్దుల్ అజీజ్, డిసిసిబి చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచలరావ్, టిడిపి నాయకులు వేలూరు కేశవ చౌదరి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు కేతా విజయభాస్కర్‌రెడ్డి, మునగపాటి సునీత, మెటుకూరు కృష్ణారెడ్డి, కాటంరెడ్డి నర్సింహారెడ్డి, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, చీర్ల వెంకటేశ్వర్లు , కటారి రమణయ్య, గుండ్లపల్లి శ్రీనివాసులుయాదవ్ తదితరులు ప్రసంగించగా మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ సర్ధార్, కౌన్సిలర్లు గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు, కొప్పోలు రమాదేవి, సూరాభాస్కర్‌రెడ్డి, పొడమేకల పెంచలయ్య ,షేక్ మహబూబ బాషా, టిడిపి నాయకులు నలిశెట్టి శీనయ్య, ఏలూరు మాల్యాద్రినాయుడు, కొమ్మి సిద్దులునాయుడు, కొమ్మి రమేష్‌నాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, ఆత్మకూరు మున్సిపాల్టీ, ఆత్మకూరు , ఏఎస్‌పేట, అనంతసాగరం, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాలకు చెందిన టిడిపి ప్రజాప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోలహలంగా "హనుమజ్జయంతి శోభాయాత్ర"







**బుచ్చి మే 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో హనుమజ్జయంతి శోభాయాత్ర కోలహలంగా జరిగింది. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతి రెడ్డి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా జెండా ఊపి శోభాయాత్రను ప్రారంబించారు.

❖ బుచ్చిరెడ్డిపాళెంలోని డిఎల్ఎన్ఆర్ హైస్కూల్ నుండి శోభాయాత్ర ప్రారంభమైన యాత్ర బైపాస్ నుండి ముంబాయి రహదారి మీదుగా చెన్నూరు రోడ్డు మీదుగా కోదండరామస్వామి దేవస్దానం వరకు సాగింది.ఈ కార్యక్రమం గురించి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి మాట్లాడుతుహనుమజ్జయంతి సందర్భంగా ఇంతమంచి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందయమని అన్నారు.భగవాన్ హనుమంతుడి ఆశీర్వాదాలు అందరికి ఉండాలని ఆమె భగవంతుడ్ని ప్రార్దించారు.

## సెట్ కాన్ఫరెన్సను విస్తృతంగా నిర్వహించండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 22 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది మధ్య సెట్ కాన్ఫరెన్స్ ద్వారా విస్తృతంగా సమావేశాలను నిర్వహించుకొని టెలి కాన్ఫరెన్స్ లు, వీడియో కాన్ఫరెన్స్ ల ఖర్చులను తగ్గించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శానిటేషన్ టౌన్ ప్లానింగ్ రెవెన్యూ విభాగాల అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విభాగాల వారీగా అందజేసిన వాకీటాకీ సెట్లలోని నిర్దేశించిన ఛానళ్ల లో వివిధ విభాగాల వారు కాన్ఫరెన్స్ లు నిర్వహించుకునేందుకు అనువుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నాయని తెలియజేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని సంబంధిత విభాగాల ప్రతి రోజు కార్యక్రమాల వివరాలు, నివేదికలు, సర్వేలు, క్షేత్రస్థాయి దర్యాప్తులు తదితర అంశాలను ఎప్పటికప్పుడు సెట్ కాన్ఫరెన్స్ ద్వారా అన్ని విభాగాల అధికారులు సమర్థవంతంగా నిర్వహించుకోవాలని కమిషనర్ ఆకాంక్షించారు. సెట్ కాన్ఫరెన్స్ లలో పాల్గొనని అధికారులు, స్పందించని అధికారులకు జరిమానాలు విధించబడునని కమిషనర్ హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సిటీ ప్లానర్ హిమబిందు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ గోకులాలు పూర్తి

### - డబ్బులు రాక ఆవేదనలో రైతులు




**కోవూరు, మే 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి గానూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మినీ గోకులాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఆరు పశువులు ఉంటే 2.30 లక్షలు, 4 పశువులు ఉంటే 1.85లక్షలు, 2 పశువులు ఉంటే 1.15 లక్షలను అందజేయడం జరుగుతుందని, అర్హత కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత డ్వామా పశు సంవర్థక శాఖ కార్యాలయం నుంచి రైతులకు సమాచారం వచ్చింది. ఈ నేపథ్యంలో కోవూరు మండలానికి 50 మినీ గోకులాలు మంజూరు కాగా.. అందులో 21 మాత్రమే రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తు చేసుకున్న మినీ గోకులాల్లో 9 గోకులాలు నిర్మాణాలు పూర్తి కాగా.. ఆరు గోకులాలు రూఫ్ లెవల్‌లోనూ, 4 మినీ గోకులాలు బేస్‌మెంట్ దశలోనూ.. రెండు గోకులాలు ఎర్త్ వర్క్‌లోనే ఉన్నాయి. ఒకవైపు డ్వామా , పశు సంవర్థక శాఖ అధికారులు, రైతులకు అవగాహన కల్పించి నిర్మాణాలు వేగవంతం చేయాలని చొరవ చూపారు. అయితే తీరా నిర్మాణం పూర్తయిన తర్వాత గత 8 నెలలుగా పూర్తి అయిన మినీ గోకులాలకు డబ్బులు జమ కాక రైతులు తీవ్రస్థాయిలో ఆందోళన చెందుతున్నారు. అసలు నిధులు విడుదల చేస్తారా.. లేదా అనే డోలాయమానంలో పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కట్టుకోమని చెప్పిన డ్వామా సిబ్బంది తమను పట్టించుకోవడం లేదని రైతులు పేర్కొంటున్నారు.

**- అసలు నిధులు చేస్తారా ..లేదా**

ఒక వైపు ప్రభుత్వం పాడి పరిశ్రమకు పూర్తిస్థాయిలో ప్రోత్సాహం ఇస్తుందని, సంబంధిత రాష్ట్రస్థాయి అధికారులు మంత్రులు ఉపన్యాసాలు చెబుతున్నా వాస్తవంగా అవి కార్యరూపం దాల్చడం లేదు. ఫలితంగా మినీ గోకులాలు నిర్మాణం చేసుకున్న పాడి రైతులు అసలు నిధులు వస్తాయా లేదా అని డ్వామా సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. సబ్సిడీ వస్తుందనే ఆశతో నిర్మాణాలు చేసుకుంటే అసలుకే మోసం వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో పాడి రైతులకు మేలు చేస్తారనుకుంటే గత 8 నెలలుగా నిర్మాణాలు చేపట్టిన పాడి రైతులకు ప్రభుత్వం నుంచి నిధులు రాక డీలా పడి ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిధులు విడుదల చేయాలని పాడి రైతులు కోరుతున్నారు.

## హనుమజ్జయంతి వేడుకల్లో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి, మే22, ప్రభాతవార్త :** హనుమజ్జయంతి వేడుకలను పురస్కరించుకుని ఉదయగిరి మండలం దుర్గంపల్లి రోడ్డు మార్గంలో వెలసి ఉన్న అభయాంజనేయస్వామిని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గురువారం దర్శించుకున్నారు. అభయాం జనేయుడికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు అభయాంజనేయస్వామి ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరారు. ఆంజనేయులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే వెంట టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉదయగిరి దుర్గం రోడ్డు మార్గాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

### - ఉదయగిరి దుర్గం రోడ్డు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి కోటి రూపాయలు నిధులు మంజూరు



**ఉదయగిరి, మే22, ప్రభాతవార్త :** పర్యాటక కేంద్రంగా మార్చాలన్న ప్రతిపాదనల నేపథ్యం లో ఉదయగిరి దుర్గం రోడ్డు మార్గాన్ని సీసీ రోడ్డుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి కోటి రూపాయలు నిధులు మంజూరు కావడంతో గురువారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ డీఈ మణికుమార్, కూటమి పార్టీల నాయకులతో కలిసి పరిశీలించారు. కిలోమీటర్ దూరం ఉన్న రోడ్డు మార్గాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పర్యాటకపరంగా ఉదయగిరి దుర్గం అభివృద్ధి చేయాల్సిందన్నారు. ఇందుకోసం ఇప్పటికే పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌తో ఉదయగిరి దుర్గం అభివృద్ధి విషయమై పలుమార్లు చర్చించడం జరిగిందన్నారు. దీనికి మంత్రి అన్ని విధాల పర్యాటక అభివృదిన కోసం సహకరిస్తానని హామీ ఇచ్చాదన్నారు. కిలోమీటర్ దూరం ఉండే దుర్గం రోడ్డును ముందుగా సీసీ రోడ్డుగా మార్పు చేయనున్నామన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి త్వరలో నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఉదయగిరి ప్రాంతం అభివృద్ధి తన లక్ష్యమన్నారు.

## నిరుపేద వధువుకు కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా పెళ్ళికానుక



**ఉదయగిరి, మే22, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం దుర్గంపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బకీరు శ్రీనివాసులు (లేట్), వెంకట నరసమ్మల కుమార్తె కృష్ణవేణి వివాహ సంద్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా పది వేల రూపాయలను పెళ్లి కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా హనుమజ్జయంతి వేడుకలు



**సీతారామపురం మే 22 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని హను మాజన్ జయంతి వేడుకలు గురు వారం మండలంలోని సీతారామ పురం,ఒగూరు వాండ్ల పల్లి, మారంరెడ్డిపల్లి, దేవిశెట్టిపల్లి, తదితర గ్రామాలలో ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు స్వామి వారి ఉరేగింపుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.ఆయా దేవాల యాలలో రాజకీయ అధికార ప్రముఖులు ప్రత్యేక పూజలో పాల్గోన్నారు.నాటక ప్రదర్శనలు,సాంస్కృతిక జానపద, కార్యక్రమాలు నిర్వహించారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్డులు పంపిణి



**సీతారామపురం మే 22 ప్రభాతవార్త :** సీతారామపురం పంచాయితీ పరిధిలోని జనసేన కార్యకర్తలకు,జనసేన క్రియాశాలక సభ్యత్వ కార్డులను నాసేవ,నాకోసం,నావంతు రాష్ట్ర కమీటి మెంబర్ జనసేన నియోజకర్గ నాయకుడు బోగినేని కాశీరావు,మండల జనసేన నాయకులు బోగినేని కాశీరత్తయ్యలు పంపిణి చేశారు. కార్యకర్తల శ్రేయస్సే ధ్యేయంగా జనసేన పార్టీ ఎల్లవేళలా ముందు ఉంటుందని ప్రతి జనసేన కార్యకర్తకు 5 లక్షల జీవిత భీమా, 50 వేల ప్రమాదభీమా అందించేలా అవకాశాలను జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఏర్పాటు చేశారని అన్నారు.ప్రతి జనసేన కార్యకర్త కుటుంబానికి జనసేన పార్టీ అన్ని విధాలాగా అండగా ఉంటుందని అన్నారు. ప్రతి కార్యకర్త జనసైనికుడుగా మారి గ్రామస్థాయి నుండి జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జనసైనికులు జగదీష్,నవీన్, దూదేకుల సుబాని నాగేంద్ర, తదితరులు పాల్గోన్నారు.

## పాలస్తీనా ముఖచిత్రం పుస్తక ఆవిష్కరణ




**నెల్లూరు,మే22 ప్రభాతవార్తవిద్య :** గురువారం నగరంలోని స్ధానిక గాంధీబొమ్మ సెంటర్‌లోని సందేమార్కెట్ యూనియన్ సమావేశ మందిరంలో పాలస్తీనా ముఖచిత్రం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రంలో ముఖ్యఅతిధులుగా రైతుకూలీసంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి జి.సునీత, ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర నాయకులు జి.మాల్యాద్రిలు పాల్గొని మాట్లాడారు.అమెరికా సామ్రాజ్యవాదల ప్రోద్భలంతో ఇజ్రాయిల్ గాజాపై సాగిస్తున్న దాడుదల నేపద్యంలో రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ఈ పుస్తకాన్ని రచించటం జరిగిందన్నారు. ఇరాక్,ఆఫ్గనిస్దాన్,ఉక్రెయిన్ వంటి దేశాలు సర్వనాశనం అవ్వదానికి అమెరికా ఎలా కారణమో అందరికి అర్ధమైందన్నారు. పాలస్తీనా ప్రజలకు సంఘీబావం తెలపాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సందేమార్కెట్ యూనియన్ అధ్యక్షులు హఫీజుద్దీన్ పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి పుస్తకాన్ని మాల్యాద్రికి అందజేశారు.నాయకులు లక్ష్మీరెడ్డి, ఖాధర్‌బాషా, ఆర్ సుబ్బరాయుడు, వివిరమణయ్య, పి.కొండమ్మ, పసుపులేటి.యానాదయ్య, శరవణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆత్మగౌరం తెలుగుదేశంపార్టీ



**ఆత్మకూరు,మే22,ప్రభాతవార్త:** తెలుగుదేశం ఆత్మగౌరవం తెలుగుదేశంపార్టీ అని , తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరులోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలో జరిగిన మినీ మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌తో కలిసి వేమిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశంపార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వేదికపై నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరులో నిర్వహి స్తున్న మినీ మహానాడులో పాల్గొనడం సంతో షంగా ఉందన్నారు. తెలుగు జాతికి ప్రపంచవ్యా ప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత సిఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తెలుగువారు ప్రపంచ స్థాయిలో రాణించగలుగుతున్నారంటే ఆయన విజన్‌వల్లే సాధ్యమైందన్నారు. టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగైరవానికి ప్రతీకగా పార్టీని స్థాపించారని, ఆయన ఆశయాలను నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్‌లు ముందుకు తీసుకెళుతున్నారన్నారు. పార్టీకోసం ప్రాణాలు ఇచ్చే కార్యకర్తలున్న ఏకైక పార్టీ టిడిపి నే నన్నారు. మంత్రి నారా లోకేష్ యువ నాయకత్వంలో టిడిపి భవిష్యత్తులో మరింత బలపడుతుందన్నారు. మంత్రి ఆనం రామానారాయణరెడ్డి అనుభవం ఉన్న నాయకు దని తన అనుభవంతో ఆత్మకూరు నియోజకవర్గంలో దాదాపు 450కోట్లరూపా యలు విలువైన పనులు నిర్వహిస్తున్నా రన్నారు. సోమశిల ప్రాజెక్ట్ దగ్గర నుంచి రోడ్లు, కాలువలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఎంపిగా కేంద్రం నుంచి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , పట్టణంలోని నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆపరేషన్ సింధూర్ తిరంగా యాత్ర

**ఇందుకూరుపేట, మే22, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని కొత్తూరు గ్రామంలో మండల బీజేపీ అధ్యక్షుడు కైలాసం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆపరేషన్ సింధూర్ తిరంగా యాత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు పవన్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పహల్గాం దాడిలో పాకిస్థాన్ ముష్కరులు మారణకాండకు భారతసైనికులు చూపించిన సాహసానికి జోహార్లు అని అన్నారు. అలాగే వీర జవాన్ మురళి నాయక్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, మారుబోయిన శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పీఎల్ రావు, చైతన్య, విజయ్ కుమార్, చెంచు కిషోర్ బాబు, ఎన్డీఏ కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కందుకూరు, మే22, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని 26వ వార్డు రజక పాలెం, అంకమ్మ గుడి వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి విగ్రహం వద్ద జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కందుకూరు ఎమ్మెల్యేపాల్గొన్నారు. ముందుగా ఈ జయంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేకి స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హనుమంతుని ఆశీస్సులతో కందుకూరు నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వార్డు నాయకులు, ప్రజలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శోభాయాత్రకు పెద్దఎత్తున తరలిన ఆర్యవైశ్యులు



**బుచ్చి మే 22 ప్రభా తవార్త :** బుచ్చి రెడ్డి పాళెంలోని జరిగిన శోభాయాత్రకు ఆర్యవైశ్య లు పెద్దఎత్తున తరలి వెళ్లారు.శ్రీవాసవీ మాత కన్యాకాపరమేశ్వరీ అమ్మవారికి పూజలు చేసి అక్కడ నుండి శోభాయాత్రకు తరలి వెళ్లిరు. పురుషులు,మహిళలు, కాషాయం తలపాగాలు పెట్టుకొని జై శ్రీరామ్ జై హనుమాన్ అంటు నినాదాలు చేస్తు,బాణా సంచిని కాలుస్తు శోభాయాత్రకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హనుమాన్ శోభాయాత్రలో పాల్గోనడం తమ అదృష్టంగా బావిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా హనుమజయంతి వేడుకలు



**చేజర్ల మే 22 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని పలు గ్రామాలలో గురువా రం హనుమాన్ జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో శ్రీహనుమాన్ స్వామి విగ్రహానికి ప్రత్యేకపూలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహి ంచారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తగా తెలుగుదేశం పార్టీ నాయకులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి దంపతులు వ్యవహారించారు. ముఖ్య అతిధిగా రావిళ్ళ లక్ష్మీనర్సా రెడ్డి పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి పూజా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. భక్తుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హనుమాన్ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అలాగే మధ్యహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బూదళ్ళ విజయమ్మ వెంకటరమణారెడ్డి, సర్వారెడ్డి,గ్రామస్తులు పాల్గోన్నారు.

## మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ఆపరేషన్



**బుచ్చి మే 22 ప్రభాతవార్త :** మాజీ మంత్రి ,వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి చేతికి సంబందించి ఆపరేషన్ జరిగింది. డాక్టర్ స్మామాట్, మరియు ప్రవీణ్ ఈఎన్ఎ ఎల్ హాస్పటల్‌లో) ఆయనకు శస్త్ర చికిత్స నిర్వహించారు. 15 రోజులు పాటు కచ్చితంగా విశ్రాంతి తీసుకో వాలని డాక్టర్లు తెలియజేశారు. దయచేసి తనను ఎవ్వరు కలవడానికి రావద్దని ఆయన మనవి చేశారు. అలాగే పోన్ ద్వారా,వాట్సాప్ మేసేజ్ కాల్స్ చేయవద్దని మనవి చేశారు.

## మోగాస్టార్ "చిరు" జన్మదినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరు,మే22 ప్రభాతవార్త-విద్య :** ఆగస్టు 22న జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగాస్టార్ పద్మభూషన్ చిరంజీవి జన్మదినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించనున్నామని జనసేన పార్టీ జిల్లా కార్యాలయ ఇన్‌చార్జ్, కొణిదల నాగబాబు మిత్రుడు జమీర్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్దానిక జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆవిష్కరణలో జమీర్ ముఖ్యఅతిధిగా పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు చిరు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని యువత ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను చేపట్టనున్నామని, అందరూ పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. జిల్లా చిరంజీవి యవత అధ్యక్షులు సురేష్ మాట్లాడుతు తమ యువత అధ్యక్షులు రవణంస్వామి నాయుడు ఆదేశాల మేరకుఈ కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. మెగా అభిమానులు, జనసేన నేతలు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత రాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్,కృష్ణారెడ్డి,గుర్రం కిషోర్‌బాబు, ప్రసాద్‌యాదవ్, రుషియాదవ్,పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి,శేఖర్,హుస్సేన్,కస్తూరి, శ్రీకాంత్,విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మిని మహానాడుకు తరలిన జెండాదిబ్బ నాయకులు



**సంగం మే 22 ప్రభాతవార్త :** ఆత్మకూరులో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో జరిగిన మిని మహానాడుకు సంగం మండలం జెండా దిబ్బ గ్రామం నుండి నాయకులు పెద్దఎత్తున తరలి వెళ్లారు. జెండాదిబ్బ నాయకులు నెల్లూరు పెంచలయ్య,పర్వతాల వెంకటరత్నం, కోసూరు ఈశ్వరయ్య, అత్తిపాటి కృష్ణయ్య, నెల్లూరు వెంకటరత్నం ,తాళ్లూరు కిషోర్, సయ్యద్ సన్నావుల్లా పఠాన్ పయాజ్, గువ్వాడి చంద్రశేఖర్, అత్తిపాటి మధు తదితరులు మహానాడుకు తరలి వెళ్లారు.

## సోమశిల నీటిమట్టం

**అనంతసాగరం,మే22 ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 100 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 45.108టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి 170 , పెన్నా డెల్టాకు 2500, కండలేరు వరద కాలువకు50 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 95.311మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## శ్రీఅభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**ఇందుకూరుపేట, మే 22, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ అభయాంజనేయస్వామి వారికి 108 లీటర్ల పాలతో అభిషేకం, పడమాల, సహస్రనామం, సహస్రనామ సింధూర అర్చన అనంతరం అన్నప్రసాద వితరణ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది.

## బోగోలు లో హనుమజయంతి వేడుకలు



**బిట్రగుంట మే 22(ప్రభాతవార్త) :** బోగోలు మేజర్ పంచాయతీ లోని శ్రీ చెన్న కేశవ స్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము లో హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం రెండవ రోజు వేదగిరి నరసింహచార్యులు ఆధ్వర్యంలో విశ్వక్స్ న ఆరాధ నపుణ్య హవచనం సహస్ర నామ ఆకుపూజ జరిగింది. ఈ కార్యక్రమం కు ఉభయ కర్తలుగా బచ్చు సుధాకర్ కుటుంబ సభ్యులు వడమాల సమర్పణ కు ఉభయకర్తలు పాశం వేణు కుటుంబ సభ్యులు వ్యవహారించారు. భక్తుల సామూహిక సింధురార్చన మహా నైవేద్యము మంగళహారతి మంత్ర పుష్పం అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగాయి. ,అనంతరం భజనసంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ ట్రస్తి బచ్చు. కృష్ణకుమార్, సంధ్య దంపతులు సూచనలు, సలహాలుమేరకు సాయిసేవకులు పాల్గొని విజయవంతం చేశారు.

## 24వ తేదీ కరేడు రానున్న రామచంద్ర యాదవ్

**ఉలవపాడు, మే22, ప్రభాతవార్త :** ఇండో సోలార్ పరిశ్రమ కొరకు భూ సేకరణ చేయు సందర్భంగా కరేడు రైతులకు మద్దతుగా భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఈనెల 24వ తేదీ శనివారం నాడు సాయంత్రం 6గంటలకు రైతుల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున రైతులకు మద్దతుగా ప్రజలందరూ పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాల్సిందిగా శ్రీనివాసులు తెలిపారు. ప్రభుత్వం మొండిగా వ్యవహారించడం గ్రామ సభ ఏర్పాటు చేయకుండానే సోమశిల నుండి నీటిని విడుదల చేస్తున్నట్లు జీవో ఇవ్వడం జిల్లాలు ఎక్కడ లేని విధంగా ఇంటింటికి తిరిగి రహస్య సర్వే ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అమరావతి రైతుల వలె స్వచ్ఛందంగా కరేడు రైతులు భూములు ఇస్తున్నట్లుగా ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి వివరించడం దారుణమని శ్రీనివాసులు తెలిపారు. త్వరలో రామచంద్ర యాదవ్ ద్వారా కేంద్ర పెద్దలను కలిసి వినతిపత్రం సమర్పిస్తామని శ్రీనివాసులు తెలిపారు.

## చెరువు కట్ట ఆక్రమణ దారులపైన చర్యలు తీసుకోండి



**బిట్రగుంట మే 22(ప్రభాతవార్త:**బోగోలు మండలం నాగులవరం చెరువు కట్టను ధ్వంసం చేసి మరి ఆక్రమించుకుంటున్న అక్రమణ దారులు పైన అధికా రులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల వైసీపీ కన్వీనర్ ఎం. వీరరఘు యాదవ్ డిమాండ్ చేశారు.చెరువు కట్టలు ధ్వంసం చేస్తే వర్షాకాల సమయం లో ఇబ్బందులు ఏర్పడతాయని ఈ విషయాన్ని అధికారులు గమనించలన్నారు.

## అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం



**కొడవలూరు, మే 21, ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన సందర్భంగా జీవజాతి పరిరక్షణకు పాటుపడదాం పర్యావరణాన్ని పరిక్షిద్దాం జీవవైవిద్యాన్ని అనే అంశాలపై గ్రంథాలయ లైబ్రేరియన్ కె.రాజేశ్వరి విద్యార్థులకు వివరించి పేర్కొన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు చదువులు ఎంతో గొప్పతనం గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల వలన జ్ఞానోదయం పొంది తల్లిదండ్రులకు, విద్యా బోధన అందిస్తున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. అనంతరం విద్యార్థులు డ్రాయింగ్ చిత్రలేఖలను గీశారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యుగంధర్ సింగ్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి పూజలు



**కొడవలూరు, మే 22, ప్రభాతవార్త:** మండలం పాత వంగల్లు పంచాయతీ గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామికి గ్రామ నాయకులు బెజవాడ యుగంధర్ సింగ్ ఆధ్వర్యంలో విశేష పూజ నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకు మ అర్చన, పాలాభిషేకం, ఆకు మాల, వడమలలు ఆలయ అర్చకులుచే సమర్పించారు. అనంతరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి నైవేద్యాలు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రైల్వే ప్లాట్ ఫారం పై గుర్తుతెలియని వ్యక్తి మృతి



**నెల్లూరు క్రైమ్, మే 22 ప్రభాతవార్త :** నెల్లూరు రైల్వే స్టేషన్ రెండో నెంబర్ ప్లాట్ఫారంపై గుర్తు తెలియని వ్యక్తి ఉండడాన్ని ప్రభుత్వ రైల్వే పోలీసులు గురువారం తెల్లవారుజామున గుర్తిం చారు. మృతునికి వయస్సు సుమారు 55 ఏళ్ల వయసు ఉంటుందని, అనారోగ్యంతో చనిపోయి ఉంటాడని భావిస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు బ్లూ, పసుపు చెక్స్ గల ఫుల్ హాండ్స్ షర్ట్, బులుగు గళ్ళ లుంగీ ధరించి ఉన్నాడని రైల్వే పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే ఎస్సై హరి చందన మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 22 ప్రభాతవార్త :** ఈ వేసవి సెలవుల్లో పిల్లలకు సంబంధించి విజ్ఞానాన్ని మరింత మెరుగు పరచేందుకు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాలను వారు పూర్తిస్థాయిలో సద్విని యో గం చేసుకోవాలని లైబ్రేరియన్ సురేంద్ర అన్నారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో గురు వారం విద్యార్థులకు క్విజ్ పోటీలు , డ్రాయింగ్ పోటీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి శిబిరాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంద న్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి ఈ శిబిరాలను తమకు అవసరమయ్యే రీతిలో మలుచుకో వాలన్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌లు పిల్లలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.

## ఆదివారం యోగా డే కార్యక్రమాలు



**కోవూరు, మే 22 ప్రభాతవార్త :** కోవూరు లోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో యోగా మాసోత్సవాలు పురస్కరించుకుని ఈ నెల 25 ఆదివారం నిర్వహించనున్న యోగాడే కార్యక్రమాలకు సంబంధించి గురువారం ఎంపీడీవో శ్రీహరిరెడ్డి ప్రత్యేక సమీక్ష నిర్వ హించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వ హించేలా తగు చర్యలు తీసుకోవాలని ఈవోపీఆర్డీ శ్రీనివాసులు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి ఉన్నారు.

## పీజీఆర్ఎస్ పిటీషన్లపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి



**కోవూరు, మే 22 ప్రభాతవార్త :** కోవూరు మండలం లోని అన్ని గ్రామాలకు సంబంధించి పీజీ ఆర్ఎస్ ద్వా రా వచ్చిన అర్జీల పరిష్కారంపై సంబ ంధిత గ్రామాల రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సకాల ంలో అర్జీలకు తగు పరిష్కారం చూపాలని తహసీ ల్దార్ నిర్మ లానంద బాబా తెలిపారు. ఈ మేరకు గు రువారం ఆయన గంగవరం గ్రామంలో వచ్చిన పీజీఆ ర్ఎస్ పిటీషన్లపై పరిశీలన చేపట్టారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ రెవెన్యూ అధికారి వారివారి పరిధిలో వచ్చిన అర్జీలకు సకాలంలో ప రిష్కారం చూపేలాతగు చొరవ తీసుకోవాలన్నారు. అర్జీలపరిష్కారంలో నిర్లక్ష్యం చూపడం సరికా దనా న్నరు. ఈసందర్భంగా ఆయన గంగవరం గ్రామ రెవెన్యూ అధికారి మల్లికార్జున్‌కు పలు సూచనలు చేశారు.

## అంధుడికి చూపు ప్రసాదించిన సంయుక్త సేవాసంస్థ



**కావలిరూరల్, మే22 ప్రభాతవార్త :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా విడవలూరు మండలం పురిణి గ్రామానికి చెందిన అంధుడు పాటూరు ధనుంజ య కు సంయుక్త సేవాసంస్థ ద్వారా రెండవ కంటికి కూడా ఆపరేషన్ చేయించి చూ పును ప్రసాదించడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర గురువారం మాట్లాడారు. అంధుడు ధనుంజయకు రెండుకళ్లు కనిపించకపోవడంతో నెలక్రితం ఒక కంటికి ఆపరేషన్ చేయించామని, ఇప్పుడు మరో కంటికి కూడా ఆపరేషన్ చేయించి సాధారణచూపును ప్రసాదించడం జరిగిందని తెలియచేశారు. ధనుంజయ గురించి తెలిసిన వెంటనే స్పందించి సహాయం చేసిన దాతలు మార్టూరు పరమేశ్వరి, గంధం ప్రసన్నాంజనేయులు, డాక్టర్ డి.కిషోర్, అంజాద్ ఆలి, ఎంవియన్ ప్రసాదరావు, ఓట్టూరు శ్రీనివాసులు, నల్లపరెడ్డి సాయిసా మ్యరెడ్డి, వేమూరు సురేష్ బాబు, లంకపల్లి శ్రీనివాసరావులకు ధన్యవాదాలు తెలియచేశారు. అంధుడు ధనుంజయ మాట్లాడుతూ తన రెండు కళ్లకు ఆపరేషన్ చేయించి సాధారణ చూపును ప్రసాదించిన సంయుక్త సేవాసంస్థకు, సహాయం అందచేసిన సంస్థ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు.

## పందుల సమస్యపై స్పందించిన మున్సిపల్ కమిషనర్



**కావలి, మే22 ప్రభాతవార్త :** కావలి పట్టణ కచ్చేరి మిట్ట 20వ వార్డులో "పందుల బెడద నుంచి మమ్మ ల్ని కాపాడండి" అంటూ ఆ ప్రాంత ప్రజలు గగ్గోలు పెట్టడంతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృ ష్ణారెడ్డి వెంటనే స్పందించారు. మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్‌కు పందుల సమస్యను వివరిం చడంతో కమిషనర్ చర్యలు చేపట్టారు. గురు వారం ఆ వీధిలో పందులను పట్టించి ఆ ప్రాంత ప్రజలకు వీ టి బెడద లేకుండా చేయడంతో ఎమ్మెల్యే దగుమాటికి, మున్సిపల్ కమిషనర్‌కు ఆ ప్రాంత ప్రజలు ధన్యవా దాలు తెలిపారు.

## భారత ప్రధాన న్యాయమూర్తిని అవమానించిన వారిపై చర్యలు చేపట్టాలి

### దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యస్.మల్లి



**కావలి, మే22 ప్రభాతవార్త :** భారత ప్రధాన న్యా యమూర్తిని అవమానించిన వారిని ఉద్యోగం నుండి తొలగించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యస్.మల్లి డిమాండ్ చేశారు. గురువారం కావలి ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో దళిత సంఘర్షణ సమితి ఆధ్వ ర్యంలో నిరసనలు వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. 18వ తేది బొంబాయి న్యాయ వాదుల సంఘం సన్మానసభలో ప్రధాన న్యాయమూర్తి యస్ఆర్ గవాయ్ పట్ల ఎవరూ ప్రోటోకాల్ పాటిం చలేదదన్నారు. మహారాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిజిపి, బొంబాయి పోలీసు కమీషనర్, బొంబాయి ఎస్పీలు ఎవరూ మర్యాదపూర్వకంగా కూడా ఆయనను కలవలేదన్నారు. కలవకపోగా అవమానించారన్నారు. అంబేద్కర్ జన్మించిన మహారాష్ట్ర గడ్డమీద భారత ప్రధానన్యాయమూర్తికి ప్రోటోకాల్ పాటించకుండా అవ మానించడం దారుణమన్నారు. దళితుడైన గవాయ్‌ని అవమానించడం ఏమిటన్నారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వారిని ఉద్యోగం నుండి తొలగించాలన్నారు. భారత న్యాయవ్యవస్థకు జరిగిన అవమానంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, సురేష్, ఆదయ్య, తిరుపతి, జడ్డా వాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు

**కావలి, మే22 ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. కావలి పట్టణం విష్ణాలయం ప్రాంగణంలో వెలసిఉన్న శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అర్చకులు రామాచార్యులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. అలాగే ముసునూరు అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కావలి పట్టణంలోని వివిధ ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. భక్తులు విశేషంగా పాల్గొని ఆంజనేయస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన తహసీల్దార్



**బిట్రగుంట మే 22 ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని చౌక ధరల దుకాణాలను మండల తాసిల్దార్ మలిశెట్టి సురేష్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన షాపుల్ని తనిఖీ చేసి షాపుల్లో నిల్వలను పరిశీలించారు. అనంతరం రేషన్ కార్డు లబ్ధిదారులతో మాట్లాడి నిత్యావసర వస్తువుల పంపిణీపై ఆరా తీశారు. పంపిణీ పనితీరుపై వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జూన్ 1వ తేదీ నుండి ఎండియు వ్యవ స్థను రద్దుచేసి నిత్యవసర వస్తువులను రేషన్ దుకాణాలు ద్వారా లబ్ధి దారులకు పంపిణీ చేసే విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు అందులో భాగంగా ఆయా గ్రామాల్లోని రెవిన్యూ కార్యదర్సులు ద్వారా ఈ సమాచారాన్ని లబ్ధిదారులకు టామ్ టామ్ ద్వారా తెలియజేయడం జరుగు తుందన్నారు. రేషన్ డీలర్లు కూడా సమయ పాలన పాటించి నిత్యవసర వస్తువులు లబ్ధిదారులకు అంద జేయాలని ఆయన ఆదేశించారు.

## బస్సులు కోసం ఆగచాట్లు



**బిట్రగుంట మే 22 ప్రభాతవార్త :** బోగోలు మండలం కప్పరాలతిప్ప నుండి నెల్లూరు వైపు కు ప్రయాణి ంచలంటే ప్రయాణికులకు చుక్కలు కనపడుతున్నాయి. సకాలంలో బస్సులు లేకపోవడంతో గంటల తరబడి వేచిచూడాల్సివాస్తోంది. సూపర్ ఫాస్ట్ బస్సులు బైపాస్ పైన వెళ్ళుతుండటంతో పల్లెవెలుగు బస్సులకోసం నాలుగు కూడల గ్రామాల ప్రజలు తిప్ప లో వేచి చూడా ల్సివాస్తోంది. ఇదే అదునుగా భావించి ప్రైవేట్ ట్రక్ ఆపరేటర్ లు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారు. ఇకనైనా ఆర్టిసి అధికారులు స్పందించి ప్రయాణికుల కష్టాలు తీర్చాల్సివుంది.

## వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**దగదర్తి, మే 22, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన లైన్స్ నగర్ హైవే నందు గుర్తు తెలియని వ్యక్తి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించాడు. అతను నెల్లూరు వైపు నుంచి కావలి వైపుకు వెళ్తున్నప్పుడు జరిగింది. ఎస్సై జంపని కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చుంచులూరులో ఘనంగా హనుమాన్‌జయంతి వేడుకలు



**మర్రిపాడు, మే22, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని చుంచులూరులోని శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానం వద్ద హనుమాన్ జయంతి వేడుకలను గ్రామస్తు లు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భం గా వివిధరకాల అభిషేకాలు, పూజా కార్య క్రమా లు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో చుంచులూరు , పరిసర ప్రాం తాల ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీపంచముఖ ఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ



**వింజమూరు, మే22, ప్రభాతవార్త :** వింజమూరు హనుమాన్ నగర్ నందలి బట్టువారిపాలెం గ్రామ రహదారి సమీపంలో నూతన నిర్మాణం చేసిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉద యం 3గంటల 30 నిమిషాల నుండి ప్రాత:కాల పూజ దీక్షా హోమము ప్రతిష్ఠ హోమము శాంతి హోమము పౌష్టిక హోమము మూల మంత్ర హోమములు జరిపించారు. అలాగే యంత్ర ప్రతిష్ఠ విగ్రహ ప్రతిష్ఠ శిఖర ప్రతిష్ఠలు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలను జరిపించారు. అలాగే భింబకలా న్యాసము మహోదనము బలి ప్రధానములు పూర్ణాహుతి కుంభాభిషేకము సర్వదర్శనము ఆశీర్వచనము శ్రేయ సంపాదనములు జరిపించారు. ప్రాణ ప్రతిష్ఠ అనంతరం స్వామివారి దర్శన భాగ్యం కలిగించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కోలాట ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కోలాట ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. భక్తులు వింజమూరు, పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమాలను నిర్వాహకులు గానుగపెంట శ్రీహరిరెడ్డి పర్యవేక్షించారు.

## ఘనంగా సీతారాముల గ్రామోత్సవం



**అనంతసాగరం, మే22, ప్రభాతవార్త:** అనంత సాగరం మండలంలోని ఉప్పలపాడు లో గురు వారం హనుమాన్ జయంతి వేడుకలను ప్రముఖ కాంట్రాక్టర్ ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. రాత్రి పురవీధుల్లో సీతా రాముల విగ్రహాలను ఊరేగించారు. ఈకా ర్యక్రమంలో గ్రామ నాయకులు మహేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుబ్బారెడ్డి, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పెన్షన్ అర్హులకు అన్యాయం



**కొడవలూరు, మే 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన ప్రతి వృద్ధులు, వికలాంగులను గుర్తించి పెన్షన్లను మంజూరు చేసి ప్రతి ఒక్కరిని ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. కానీ ప్రభుత్వ ఆదేశాలను మండల అధికారులు పక్కదారు పట్టిస్తూ అర్హులైన వికలాంగులకు అన్యాయం జరుగుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో చోటా నాయకుల ప్రోత్సాహంతో కొంతమంది డాక్టర్ల ద్వారా నకిలీ సర్టిఫికెట్లు పొంది పెన్షన్లు పొందడం జరుగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. మండల అధికారులు నిజమైన అర్హులను గుర్తించి పెన్షన్లు మంజూరు చేయాలని కొడుతున్నారు. ఈ సమస్య పట్ల స్థానిక ఎంపీడీవో సుబ్బారావును వివరణ కోరగా పూర్తి పరిశీలన గ్రామ కార్యదర్శులకు ఇలాంటి సమస్యలు రాకుండా గుర్తించి తదుపరి జిల్లా అధికారుకు తెలియపరచి పరిష్కారం తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## గత ప్రభుత్వంలో కేటాయింపు ఇళ్ల స్థలాలు పరిశీలన

### – ఆర్డీవో వంశీకృష్ణ



**కొడవలూరు, మే 22, ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయింపు పై జిల్లా అధికారులు ఆదేశాల మేరకు కావలి ఆర్డిఓ వంశీకృష్ణ రెండు లేఔట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గత ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయింపు చేయడం సమాచారం మండల రెవెన్యూ అధికారుల సమక్షంలో పరిశీలన చేయడం జరిగింది. ఎంతమందికి అర్హులైన వారికి ఇండ్ల స్థలాల పట్టాలు అందినవా లేదా అని పూర్తి వివరాలు రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ రెడ్డి, హౌసింగ్ ఏఈ ముక్తార్ భాష, కొడవలూరు వీఆర్వో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరామ మారుతి నిలయం నందు వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**కలువాయి మే 22 ప్రభాతవార్త :** మండలంలోని కుల్లూరు శ్రీ ఆరామమారుతి నిలయం నందు గురు వారం హనుమాన్ జయంతి పురస్కరించుకొని వేడు కలను అత్యంత భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా వేకోజామున స్వామి వారికి సుప్రభాత సేవతో ప్రారంభం అయి పంచామృ తాభిషేకం, స్వామి వారి 39 అడుగుల మూలవి రాట్‌కు పాలాభిషేకం, అదేవిధంగా స్వామికి ఆకు పూజ, సహస్రనామార్చన, కార్యక్రమాలు నిర్వహించ గా మధ్యహ్నా తీర్థ ప్రసాద వినియోగం, అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాయింత్రం వడమాలతో సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు .కార్యక్రమంలో పాల్గోన్న భక్తులకు మా దాసు కుటుంబీకుల ఆద్వర్యంలో పండ్లు, ప్రసాద వితరణ చేశారు. అనంతరం భజన కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్దానం నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ ప్రత్యేకంగా నిలిచింది. ఈకార్యక్రమాలకు శ్రీఆరామ మారుతి నిలయం అద్యక్షులు మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాధరం నళినమ్మ శాశ్విత అద్యక్షులు మాదాసు యజ్ఞ పవన్, అపర్ణ డాక్టర్ కనకాల వెంకటేష్, డాక్టర్ శిల్పా, శ్రీరాఘ ల ఆద్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించగా స్వామి వారి భక్త బృందం కార్యక్రమాలు పర్యవేక్షించారు.

**అభయాంజనేయస్వామి సేవలో ప్రముఖులు**



హనుమాన్ జయంతి పురస్కరించుకొని కుల్లూరు అభయాంజనేయస్వామి వారి సన్నిధిలో నిర్వహిం చిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్, టిటిడి చైర్మన్ బి ఆర్ నాయు డు, ఆనం చెంచు సుబ్బారెడ్డి, గూటూరు కన్న బాబు, తదతరులు పాల్గోని స్వామి వారిని దర్శిం చుకున్నారు. మాదాసు గంగాధరం ఆద్వర్యంలో ప్రముఖులకు వేద ఆశీర్వచనంతోపాటు స్వామి వారి ఆశీస్సులు అందజేశారు.

## మండలాధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్‌ను సన్మానించి ఉపాధి హామీ సిబ్బంది



**ముత్తుకూరు, మే 22, ప్రభాతవార్త :** టిడిపి మండలాధ్యక్షుడుగా నూతనంగా పదవి బాధ్య తలు చేపట్టిన నీలం మల్లికార్జున యాదవ్‌ను ఉపాధి హామీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలి సారు. అనంతరం వారు కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. మరెన్నో పద వి బాధ్యతలు అలంకరించాలని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మండలాధ్యక్షుడిని సన్మానించిన కృష్ణపట్నం టిడిపి నాయకులు



**ముత్తుకూరు, మే 22, ప్రభాతవార్త :** మండలాధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నీలం మల్లికార్జున యాదవ్‌ను కృష్ణ పట్నం టిడిపి నాయకులు వావిళ్ళ వెంకట రమణ య్య, అక్కయ్యగారి మొలకయ్య తదితరులు ఆయను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి ఆయనతో కలిసి ఎల్లవేళలా తోడుగా ఉంటామని వారు మండలాధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్‌కు హామీ ఇచ్చారు.

## చిన్నారులకు వ్యాక్సిన్ తప్పనిసరి



**నెల్లూరు కలెక్టరేట్, మే 22, ప్రభాతవార్త :** జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులందరికీ ఎంఆర్ (మీజిల్స్, రూబెల్లా టీకా) వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ వారి ఛాంబర్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై జిల్లా టాస్క్‌ఫోర్సు కమిటీ సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లాలో తట్టు, పొంగు, రూబెల్లా వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలు, చిన్నారులకు అందించిన టీకాల వివరాలను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తట్టు, పొంగు వ్యాధుల నివారణ టీకాలు వేసుకోకుండా వున్న చిన్నారులను గుర్తించి ప్రతిఒక్కరికీ టీకాలు వేయాలన్నారు. తట్టు, పొంగు కేసులు నమోదైన ప్రాంతాల్లో ముమ్మరంగా సర్వే చేసి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ముందస్తు జాగ్రత్తలపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మూడురౌండ్లలో ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు. ఈనెల 26 నుంచి 31 వరకు మొదటి రౌండ్, జూన్ 23 నుంచి 28 వరకు రెండోరౌండ్, జ్యూలై 21 నుంచి 26వరకు మూడో రౌండు టీకాల కార్యక్రమం జిల్లావ్యాప్తంగా నిర్వహిం చారు. ప్రధానంగా అర్బన్ ప్రాంతాల్లో, మురికివాడలు, ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు, మత్స్య కార గ్రామాలను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రాంతాల్లో ప్రతిఒక్క చిన్నారికి వ్యాక్సిన్ అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఐదేళ్లలోపు ఏ ఒక్క చిన్నారి కూడా టీకాలు వేసుకోకుండా వుండకూ డదని, ప్రతిఒక్కరికీ టీకాలు అందించేందుకు వైద్యారోగ్యశాఖ సిబ్బంది ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. జిల్లాలో ఒక్క కేసు కూడా నమోదు కాకుండా ఉండడమే ప్రధాన లక్ష్యంగా ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, ఐసిడిఎస్ పిడి సువర్ణ, డిసిహెచ్ఎస్ పరిమళ, మెప్మా పిడి లీలారాణి, ఐటిడిఎ పివో మల్లికా ర్జున్‌రెడ్డి, జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ, డాక్టర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఎం డి యు విధానాన్ని రద్దు చేయడం హర్షనీయం



**నెల్లూరు కలెక్టరేట్, మే 22, ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఎండియు విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించడం హర్షనీయమని రేషన్ డీలర్ల అసోసియేషన్ నేతలు పేర్కొన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరా శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎండియూ విధానం రద్దు చేసి ద్వారా సరుకులను పంపిణీ చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ విధానంతో తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కూటమి ప్రభుత్వం ఆ విధానాన్ని రద్దుచేసి మేలు చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి నారా లోకేష్, తదితరులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ అసోసియేషన్ నేతలు నాయకులు పాల్గొన్నారు.

